# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

శనివారం | 21 | సెప్టెంబర్ | 2024 పేజీలు: 8


# తిరుమల లడ్డు పవిత్రతను గత ప్రభుత్వం దెబ్బతీసింది

## విశాఖ ఎంపి శ్రీభరత్

**నందిని సంస్థ ను ఎందుకు పక్కకు తప్పించారో చెప్పాలి**

**తిరుపతి తరహా ఘటనలతో మిగిలిన ఆలయాల్లో కూడా పరిక్షలు జరపాల్సిన పరిస్థితి ఉంది**



విశాఖపట్నం సెప్టెంబర్ 20 మనం న్యూస్:లి తిరుమల లడ్డూల నాణ్యతపై తీవ్రమైన ఆరోపణలు వచ్చిన నేపధ్యంలో, విశాఖపట్నం ఎంపి శ్రీభరత్ గారు ఆందోళన వ్యక్తం చేస్తూ, తిరుమల పవిత్రత ను వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసింది అని పేర్కొన్నారు. "నేషనల్ డైరీ రిపోర్ట్ ఆధారంగా ఐదు వేర్వేరు పరీక్షలు చేయగా, లడ్డూల్లో స్వచ్ఛమైన నెయ్యి కాకుండా పామాయిల్ మరియు ఇతర నూనెలు వాడినట్లు తేలింది. ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విషయం," అని శ్రీభరత్ పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో నందిని సంస్థ ద్వారా లడ్డూల తయారీకి అవసరమైన నెయ్యి సరఫరా చేయడాన్ని అడ్డుకోవడం ఈ పరిస్థితికి దారితీసిందని ఆయన ఆరోపించారు. " వైసిపి ప్రభుత్వం పెద్దలు దీనిపై సమాధానం చెప్పాలి. ఇది చాలా దురదృష్టకర పరిణామం. సీబీఐ విచారణ జరిపితే నిజాలు బయటకు వస్తాయి," అని ఆయన చెప్పారు. ప్రభుత్వ మార్పు అనంతరం ఈ విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో కేవలం తప్పులు చేయడమే కాదు, ఆ తప్పులను దాచిపెట్టే ప్రయత్నాలు కూడా జరిగాయని విమర్శించారు. "తిరుపతి తరహా ఘటనలతో మిగిలిన ఆలయాల్లో కూడా పరిక్షలు జరపాల్సిన పరిస్థితి ఉంది," అని శ్రీభరత్ వ్యాఖ్యానించారు.

**లబ్ధిదారులతో మాట్లాడి.. మంజూరైన ప్రతి ఇల్లునూ**

# కట్టించి తీరాల్సిందే..

**జిల్లా అధికారులను ఆదేశించిన గృహ నిర్మాణ శాఖ ఎండీ రాజాబాబు**

**సమన్వయ కృషితో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తాం జిల్లా కలెక్టర్**



విశాఖపట్టణం సెప్టెంబరు 21మనం న్యూస్....పేదల సొంతిటి కలను నెరవేర్చటం లో భాగస్వామ్యం అవుతూ మంజూరైన ప్రతి ఇల్లునూ అధి కారులు దగ్గరుండి కట్టించాలని, గుత్తేదార్లకు, లబ్ధిదారులకు సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె. విశ్వనాథన్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం జీవీఎంసీ మీటింగు హాలులో సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన నిర్మాణాల ప్రగతిని తెలుసుకున్న ఆయన మరిన్ని ఫలితాలు సాధించాలని నిర్దేశించారు. సాంకేతిక సమస్యలను అధిగమించి నిర్మాణాల్లో జోరు పెంచాలని విశాఖపట్టణం జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు.

**ఒక్కసారి లబ్ధిపొందిన వారికి మరొక్క అవకాశం ఉండదు**

సమావేశంలో భాగంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 1.0 పథకంలో భాగంగా లబ్ధిపొందిన వారికి మరొక్క గృహ సంబంధిత పథకంలో అవకాశం రాదని రాజాబాబు

..మిగతా 2లో




## అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్

9

## ప్రజా ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించండి

**భీమిలి ఎమ్మెల్యే గంటా**

2



## కూటమి వందరోజుల పాలనపై సంబరాలు



**ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్**

2

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

వందరోజుల పాలన అత్యద్భుతం

ప్రజల్లో అభద్రతాభావం తొలగిందన్నారు



## ప్రజా ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించండి

**భీమిలి ఎమ్మెల్యే గంటా**

భీమునిపట్నం, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : ప్రజల ఆశలు, ఆకాంక్షలకు తగ్గట్టు పరిపాలిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. ఆనందపురం ఎం.పి.డి.ఓ. కార్యాలయంలో శుక్రవారం జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తమది ప్రజా ప్రభుత్వమని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. విపత్తు వచ్చినప్పుడు స్పందించిన తీరే ప్రభుత్వ పనితీరుకు ప్రామాణికమని, విజయవాడ వరదలు, విశాఖపట్నం హుద్ హుద్ సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజలు గుండెల్లో పెట్టుకునేలా చేసిందని తెలిపారు. ఈ రెండు సందర్భాల్లో కూడా చంద్రబాబు స్థానికంగా ఉండి, సాధారణ పరిస్థితులు నెలకొనే వరకూ చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. విజయవాడ వరదల్లో ముఖ్యమంత్రి పని తీరుకు 97 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. రైలు ప్రమాద స్థలాన్ని కూడా హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిన గొప్పతనం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని ఎద్దేవా చేశారు. ప్రజా వ్యతిరేకత పనులతో అయిదేళ్లలో వైసీపీ 151 స్థానాల నుంచి 11 స్థానాలకు పడిపోయిందని తెలిపారు. నిరుద్యోగ



యువత భవిష్యత్ కు భరోసా ఇచ్చేలా 16,347 పోస్టులలో మెగా డీఎస్సీ, పేదల ఆకలి తీర్చడానికి రూ.5 కే భోజనం అందించే అన్నా క్యాంటీన్లు, రూ.1,000 పెన్షన్ పెంపు, ప్రజలను భయభ్రాంతులను చేసిన ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు చేశామని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 సిలిండర్ల పథకాలు తొందర్లోనే అమలు చేస్తామని ప్రకటించారు. ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాల్లోని 64 పంచాయతీలను జీవీఎంసీలో విలీనం చేయనున్నామని, భీమిలి పట్టణంలోని మూడు ప్రధాన రోడ్లను విస్తరించనున్నట్లు వెల్లడించారు. భీమిలి అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్, కె.రామానాయుడు, జి.సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులతో మాట్లాడి.. మంజూరైన ప్రతి ఇల్లునూ

# కట్టించి తీరాల్సిందే..

మొదటి పేజీ తరువాయి...

స్పష్టం చేశారు. పీఎం ఆవాస్ యోజన 2.0 నేపథ్యంలో కొంతమంది లబ్ధిదారులు పునరాలోచణ లో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 1.0లో లబ్ధి పొందిన వారికి 2.0లో అవకాశం రాదని, మార్పులు చేర్పులు ఉండబోవని తేల్చిచెప్పారు. దీనిపై లబ్ధిదారులకు క్షేత్రస్థాయి అధికారులు క్షుణ్ణంగా వివరించి చెప్పాలని, ఇప్పుడు మంజూరైన ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకునేలా ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను ఒప్పించాలన్నారు. నిధులు పుష్కలంగా ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకునేందుకు అందరూ చొరవ చూపాలన్నారు. పెండింగ్ బిల్లులేమైనా ఉంటే నివేదించాలని, వారం రోజుల్లో పరిష్కరిస్తానని గృహ నిర్మాణ శాఖ ఎండీ చెప్పారు. మన ఇల్లు.. మన గౌరవం కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేసి లబ్ధిదారులను ఉత్సాహంగా భాగస్వామ్యం చేయాలని సూచించారు.

**సమన్వయ కృషితో మెరుగైన ఫలితాలు సాధిస్తాం జిల్లా కలెక్టర్**

జిల్లాలో జరిగిన ఇళ్ల నిర్మాణాల ప్రగతిని గృహ నిర్మాణ శాఖ ఎండీకి వివరించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ 100 రోజుల ప్రణాళికకు అనుగుణంగా అందరం సమన్వయంతో పని చేస్తామని, ఇళ్ల నిర్మాణాల్లో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తామని చెప్పారు. లేఅవుట్లలో ఉన్న సాంకేతిక సమస్యలను అధిగమించి ముందుకెళ్తామని, కనీస వసతులను కల్పిస్తూ లబ్ధిదారులకు సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా జిల్లాలోని పరిస్థితిపై సమీక్షించిన కలెక్టర్ అధికారులు, గుత్తేదార్లతో ప్రత్యేకంగా మాట్లాడి నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు. రోజుకు 80 నుంచి 100 ఇళ్లకు సంబంధించి స్టేజ్ అప్డేషన్ జరగాలని నిర్దేశించారు. స్థానికంగా ఉన్న సమస్యల తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జియో ట్యాగింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి.. లబ్ధిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించి ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.

సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ డి. అఖిల, విశాఖ, భీమిలి, పెందుర్తి ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, శేషశైలజ, ఇతర విభాగాల అధికారులు, గుత్తేదార్లు తదితరులు పాల్గొన్నారు...

# కూటమి వందరోజుల పాలనపై సంబరాలు

**ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్**

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం**

**వందరోజుల పాలన అత్యద్భుతం**

**ప్రజల్లో అభద్రతాభావం తొలగిందన్నారు**

దేవీపట్నం సెప్టెంబర్ 20(మనం న్యూస్): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రజా ప్రభుత్వ పాలన ఎంతో అభివృద్ధి దిశగా ఎన్నో అడుగులు వేసింది. వందరోజుల పాలన అత్యద్భుతమని ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి వారం రోజులపాటు కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు వివరించడం, రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రజలకు వివరించడం జరుగుతుందని మిరియాల శిరీష స్పష్టం చేసారు. శుక్రవారం దేవి పట్నం మండలం ఇందుకూరు పేట, చిన్న రమణయ్యపేట లో జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు మిరియాల శిరీష భాస్కర్ మాట్లాడుతూ, ఐదేళ్లు రాజకీయ అక్కసు ప్రదర్శించి రాక్షసానందం పొందిన నిరంకుశత్వం బద్దలై ప్రజల ఆకాంక్షల నుంచి ఉదయించిన కూటమి ప్రభుత్వానికి వంద రోజులు పూర్తయిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు పట్టం కడుతూ.. అభివృద్ధే కంకణంగా... ఇచ్చిన హామీలను ఒక్కోటిగా నిజం చేస్తూ.. వైసీపీ అరాచకత్వంతో కుంటుపడ్డ నియోజకవర్గానికి మళ్లీ జవసత్వాలు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం రూపురేఖలను మార్చే దిశగా ఈ వందరోజుల్లో వడివడిగా ఎన్నో అడుగులు వేసుకుంటూ కదులుతోంది. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతోందన్నారు. ఏ రోజుకొస్తాయో తెలియని ఉద్యోగుల, పెన్షన్‌దారుల జీతాలు ఠంచనుగా ఒకటినే జమ చేస్తున్నామన్నారు. అరకొర పింఛన్ స్థానంలో పెంచిన పెన్షన్ నేరుగా లబ్ధిదారుల ఇంటికే అందజేత కార్యక్రమం, అన్న క్యాంటీన్లకు అయిదేళ్ల గ్రహణం వీడి పేదోడి ఆకలి తీర్చుతూ కళకళలాడుతున్నాయన్నారు. ఖాళీ ఖజానా నుంచి మళ్లీ ఆర్థిక పరిపుష్టి దిశగా పంచాయతీలు పయనం ఈ వందరోజుల్లో పంచాయతీలకు కోట్ల రూపాయల ఆర్థిక సంఘం నిధులు జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ పథకాలు ప్రకటించింది. అందులో ఒక్కో హామీని వడివడిగా అమలుచేస్తోందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు అమలు చేసింది. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్ అందివ్వబోతోంది. ఇంటింటికి కుళాయిపైనా సమీక్షించింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపైనా ఇప్పటికే అధ్యయనం దాదాపు పూర్తిచేసిందని తెలిపారు.

శుక్రవారం నుంచి ఆరు రోజులపాటు 'ఇది మంచి ప్రభుత్వం' పేరిట ఎమ్మెల్యేలు ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టామన్నారు. కేంద్రం, రాష్ట్రం చేసిన పనుల వల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరుగుతోందనే విషయాన్ని చెప్పడంతోపాటు భవిష్యత్తులో చేయబోయే కూటమి ప్రభుత్వ కార్యక్రమాల గురించి వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకరాలు, ఎంపీ పురందేశ్వరి ఇప్పటికే పిలుపునివ్వడంతో అన్నిచోట్లా ఈ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి వెళ్లేవిధంగా ఈ కార్యక్రమం సాగేందుకు ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతోపాటు రంపచోడవరం పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్, టీడీపి జనసేన బిజెపి కూటమి నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తిరుమల దేవస్థానం పవిత్రతను దెబ్బ తీశారు

**కొణతాల వెంకటరావు**

అనకాపల్లి, సెప్టెంబర్ 20 (మనం ప్రతినిధి): తిరుమల తిరుపతి దేవస్థానంలో కాసులకు కక్కుర్తి పడి ఆనాటి ఈ ఓ ధర్మారెడ్డి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు పేటెంట్ ను దెబ్బతీశారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ధర్మారెడ్డి సుబ్బారెడ్డి కరుణాకర్ రెడ్డి లపై విరుచుకుపడ్డారు. గత ఐదు సంవత్సరాలు వైసిపి జగన్ రెడ్డి ప్రభుత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు తయారీకి ఉపయోగించే నెయ్యి కొనుగోలుకు కాసులకు కక్కుర్తి పడి నాసిరకం అది ఆయిల్, కొవ్వు తో తయారుచేసిన నెయ్యును లడ్డుకు ఉపయోగించి నాణ్యతను తగ్గించి దేవస్థాన పవిత్రతను దెబ్బ కొట్టారని వెంకటరావు మండిపడ్డారు. తిరుమల హాతిరామ్ మఠం భూములు పెద్దిరెడ్డి భుమన చెవిరెడ్డి రోజారెడ్డి పోటీలు పడి భూములు దోచుకున్నారని, తిరుపతి చుట్టుపక్కల ఇల్లు కట్టుకున్న బిల్డింగులను పడగొట్టించి లాక్కున్నారని, టీటీడీ నిధులు రూ. 500 కోట్లు కేటాయించి, సత్రాలు కోవెల కు నిధులు కేటాయించి 25% కమిషన్ కొట్టేసారని, శ్రీవాణి ట్రస్ట్ నిధులు రూ. 500 కోట్లు మళ్లించారని వెంకటరావు అన్నారు. స్వామివారితో చెలగాటమాడితే మహామేత రాజశేఖర్ రెడ్డి ఏడుకొండలను రెండు కొండలు మాత్రమే స్వామివారి అని తక్కిన కొండలు శేషాచలం అడవులో ఉన్న ఎర్రచంద్రాన్ని దోచుకోవడానికి ప్రయత్నం చేసినందుకు రాజశేఖర్ రెడ్డి కనుమరుగయ్యారని, ధర్మారెడ్డి అవినీతికి పాల్పడ్డారు కాబట్టి ధర్మారెడ్డి




కొడుకు అకాల మరణం పొందారని, వెంకటేశ్వర స్వామి తో పెట్టుకుంటే భూమ్మీద ఎవరు ఉండరని గుర్తుపెట్టుకోవాలని వీరు దోపిడీపై ప్రభుత్వం విచారణ చేసి విజిలెన్స్ రిపోర్ట్ చేసి కఠినంగా శిక్షించాలని వెంకటరావు అన్నారు. ఇక తిరుమల లో భక్తులు కానుకలు సమర్పిస్తున్నారని, వారికి సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని సామాన్య కుటుంబం టిఫిన్లు చేయాలంటే వందల రూపాయలు ఖర్చు పెట్టవలసి వస్తుందని, దేవస్థాన క్యాంటీన్లు చౌకు ధరలకు ఏర్పాటు చేయాలని, అలాగే శ్రీవారు సేవకులు భక్తులకు ఆనేక సేవలు అందిస్తున్నారని వారికి కేవలం భోజనం మాత్రమే ఏర్పాటు చేస్తున్నారని ఉదయం టిఫిన్, సాయంత్రం,ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని గతంలో స్కాట్ సేవకు వచ్చిన వారికి టిఫిన్ ఉదయం సాయంత్రం ఏర్పాటు చేసే వారిని రోజుకు వేలమంది సేవలు అందిస్తున్న వారికి దేవస్థానానికి ఇది భారం కాదని దేవస్థానం ఈవో, జేఈవో, పి ఆర్ ఓ పరిశీలించవలసిన అవసరం ఉందని వెంకటరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి డివివి అప్పారావు 81 కార్యదర్శి రామోజీ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



## ముంచంగిపుట్టులో మండల స్థాయి ఆటల పోటీలు

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : ఆటల పోటీల వలన విద్యార్థులలో మానసిక ఉల్లాసం, చదువు పట్ల ఆసక్తి, పోటీ తత్వం కలుగుతుందని మండల విద్యాశాఖ అధికారి కే కృష్ణమూర్తి అన్నారు. ముంచంగిపుట్టు మండలంలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులతో (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆటల పోటీలను శుక్రవారం నిర్వహించారు.వాలీబాల్, కబడ్డీ, కోకో, రన్నింగ్ మొదలైన ఆటల పోటీలను నిర్వహించి ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ ఆటల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు భోజనాలు సైతం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కె కృష్ణమూర్తి తో పాటు బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాణిక్యాలరావు, తిరుపతిరావు, మండల కన్వీనర్ సుబ్బారావు, ఉపాధ్యాయులు రామారావు, రాధాకృష్ణ, అనంతరావు మండలంలో గల అన్ని ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడల ప్రారంభోత్సవం



పెదబయలు సెప్టెంబర్ 20 మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలంలో జిల్లా పరిషత్ క్రీడ మైదానంలో మండల స్థాయి పలు పాఠశాలల. విద్యార్థులు200 మందిహాజరయ్యారు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలు ప్రారంభోత్సవం చేశారు స్థానిక మండల విద్యాశాఖ అధికారి పుష్ప జోసెఫ్ అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు క్రీడల పై దృష్టి సారించాలని క్రీడాల వలన ఆరోగ్యానికి మంచిదని ప్రతి విద్యార్థి క్రీడలపై సత్తా చాటాలని ఆమె తెలిపారు స్థానిక బాలురు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడల వలన శరీరం దృఢపడి వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు ఉంటారని, ప్రతి విద్యార్థి ఆటలపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు మండల స్థాయి క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు నియోజకవర్గం స్థాయికి పంపిస్తామని, తెలిపారు అందులో విజేత పొందిన వారికి ఉత్తరాంధ్ర జిల్లాస్థాయిలో పంపిస్తామని తెలిపారు, ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలలో దృష్టి పెట్టి, పోటీలలో గెలుపొంది పెదబయలు మండలానికి, మంచి ఘనత తీసుకురావాలని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూకే స్వర్ణలత, ప్రధానోపాధ్యాయులు, సతీష్, చిట్టమ్మ, మూర్తి నారాయణ, ఫిజికల్ డైరెక్టర్ సాధూరం గోపాలరావు నాయుడు, సి ఆర్ పి ఎస్ స్కూల్ కాంప్లెక్స్ సి ఆర్ పి ఎస్ మధ్య రాజు ఉపేంద్ర క్రీడ విద్యార్థులు పాల్గొన్నారు,





## రూడకోటలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం

పెదబయలు సెప్టెంబర్ 20మనం న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజుల అయినందున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని అల్లూరి జిల్లా పెదబయలు మండలం రూడకోట పంచాయతీలో శుక్రవారం సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి "ఇది మంచి ప్రభుత్వం" స్టిక్కర్లను అంటించి ప్రభుత్వం 100 రోజులలో ప్రజలు మెచ్చిన కొన్ని ముఖ్యమైన అంశాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం 100 రోజులలో చేసిన కార్యక్రమాలు నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ, పింఛన్ పెంపు, ప్రతి నెల ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు, పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లో ప్రారంభం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు గూర్చి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు టిడిపి నాయకులు కిముడు బుచ్చిరాజు, లకే చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రంపాలెం దుర్గాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



మధురవాడ సెప్టెంబరు 21మనం న్యూస్ : మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు దుర్గాలమ్మ అమ్మవారికి భాద్రపద మాసం శుక్రవారం సందర్భంగా నిత్య అర్చనలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక కుంకుమార్చనలు, పుష్పార్చనలు మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరిప్రసాద్ శర్మ, మూర్తి శర్మలు జరిపించి నీరాజన మంత్రపుష్పం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శుక్రవారం రోజు కావడంతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలు జరిపి అమ్మవారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా సాయిప్రియా గార్డెన్ వాస్తవ్యులు రమేష్ , జయశ్రీ దంపతులు సహకారముతో ఏర్పాటు చేసిన పులిహోర ప్రసాదం అమ్మవారికి సమర్పించి అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. సాయంత్రం వేళ దుర్గాలమ్మ అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, జలాభిషేకం చేసి ప్రత్యేకంగా అలకరణ చేసి కుంకుమార్చనలు పుష్పార్చనలు చేసి నీరాజనం మంత్రపుష్పం సమర్పించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్ళా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, కమిటీ సభ్యులు పిళ్ళావెంకటరమణ, పోతిన పైడిరాజు, పొట్నూరి హరికృష్ణ, పిళ్లా రాజు, గ్రామ పెద్దలు బోగవిల్లి నాని ముఖ్య సభ్యులు పిళ్ళా పోతరాజు, పి.వెంకటరమణ, పిళ్ళా అప్పన్న, యస్.శ్రీను,పిళ్ళా సూరిపాత్రుడు, దుక్క అప్పారావు, పోతిన రాంబాబు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## యాదవ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా రమేష్ యాదవ్



బుచ్చెయ్యపేట సెప్టెంబర్ 20 మనం న్యూస్ :-మండల యాదవ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా వడ్డాది గ్రామానికి చెందిన సింగంపల్లి రమేష్ యాదవ్ ఎన్నికయ్యారు.ఈ మేరకు జిల్లా యాదవ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బర్నికాన బాబురావు ఆధ్వర్యంలో బుచ్చియ్యపేట లో వెంకటేశ్వరస్వామి ఆలయంలో సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సింగంపల్లి రమేష్ యాదవ్ కు సభ్యులు మద్దతు తెలపడంతో మండల యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సింగంపల్లి రమేష్ యాదవ్ ను జిల్లా నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రమేష్ యాదవ్ ను జిల్లా నాయకులు అభినందించి సత్కరించారు. సంఘం బలో పేతానికి కృషి చేయాలని కోరారు.

## టిడిపి పాలనలో గిరిజనులకు మంచిరోజులు

### టిడిపి మండల అధ్యక్షులు బుజ్జిబాబు

అనంతగిరి సెప్టెంబర్ 20 మనం న్యూస్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అనంతగిరి పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలోని శుక్రవారం టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఆంటిపర్తి బుజ్జిబాబు ఆద్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంటిపర్తి బుజ్జిబాబు మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం ఏర్పడి



వందరోజుల్లో మంచిపాలనకు సీఎం నారా చంద్రబాబు నాంది పలికారన్నారు.రాష్ట్ర ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ బుర్జా లక్ష్మి మాట్లాడుతూ గిరిజన గ్రామాలు మంచి రోజులువచ్చాయన్నారు. వందరోజుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి చేసారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యవర్గ సభ్యులు మొసియా జోగులు ప్రధాన కార్యదర్శి తెడబారికి ఆనందరావు ఉపాధ్యక్షులు సమర్ది దొన్ను అరకు పార్లమెంట్ నేగల సుందరరావు యువ నాయకులు మట్టం శ్యామ్ సుందర్ దయానిధి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధికి రెక్కలు



ఎటపాక:మనం న్యూస్ : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తూ, అభివృద్ధికి బాటలు వేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని,ఆంక్షలకు,అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ యువజన నాయకులు పాటి సంపత్ కుమార్ అన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలంలోని ఎటపాక పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సర్పంచ్ కార వెంకటేశ్వర్లు మరియు సెక్రటరీ పద్మావతి అధ్యక్షతన మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు పాటి సంపత్ కుమార్ మరియు ఐటీడీపీ ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన సందర్భంగా మరియు అభివృద్ధి ఇది మంచి ప్రభుత్వం అనే పేరుతో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు మరియు పాటి సంపత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ వంద రోజుల్లో సాధించిన సంక్షేమ మరియు అభివృద్ధి గురించి తెలపడం జరిగింది.మొదటిగా 3000 పెన్షన్ ని 4000గా చేసి ముందుగా ఇస్తానన్న మూడు నెలల పెన్షన్ ని కలిపి ఒకేసారి 7000 రూపాయలు ఇచ్చి దేశ చరిత్రలోనే ఇది మొదటిసారి గా నిలిచారు.మెగాడియస్సి 16437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ,ప్రజల కంటికి నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం.స్థానిక సంస్థలకు 1452 కోట్లు నిధులు మంజూరు చేసి నిర్వీర్యం అయిన పంచాయతీలకు తిరిగి ప్రాణం పోశారు. ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయితీలను ఒక తాటి మీదకు తెచ్చి ఒకే సారి గ్రామ సభ నిర్వహించి రికార్డ్ సృష్టించారు. 5రూపాయలకే అన్నం పెట్టే 100 అన్నకాంటిన్లు ప్రారంభించారు అని అన్నారు.

దీనికి సంభందించిన ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను పంచాయితీ సిబ్బంది కూటమి నాయకులు కలిపి ఇంటింటికి స్టికర్స్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమములో దుద్దుకూరు రాము,దాడి ప్రవీణ్, పాలడుగు నవీన్,అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్,వార్డు మెంబర్ కరుణ,సచివాలయం సిబ్బంది యర్రయ్య,వెల్ఫేర్ డిపార్ట్మెంట్స్ నాగమణి,కంప్యూటర్ ఆపరేటర్ కిరణ్, మువ్వ.సందీప్, అనుగోజు శ్రావణ్, కూటమి నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## జీవీఎంసీ స్థాయి సంఘంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

### నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం, సెప్టెంబర్ 20 మనం న్యూస్: నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో స్థాయి సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 124 అంశాలతో కూడిన అజెండాను పొందుపరచగా, వాటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించిన పిదప 2 అంశాలు రద్దు పరచడమైనదని, 35 అంశాలు వాయిదా వేయడమైనదని, మిగిలిన 84 అంశాలు సభ్యులు ఆమోదించడమైనదని ఆమె తెలిపారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన సుమారు రూ.13.18 కోట్లు, ప్రజారోగ్య విభాగానికి సుమారు రూ.2.26 కోట్ల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని చైర్ పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో జీవీఎంసీ కార్యదర్శి ఎం.వి.డి ఫణి రామ్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసు దేవ రెడ్డి, కార్యనిర్వాహక ఇంజినీర్లు దిలీప్, రత్నాకర్ రెడ్డి, సహాయక వైద్యాధికారులు డాక్టర్లు కిషోర్, కిరణ్ కుమార్, కృష్ణంరాజు, సునీల్, ఉప కార్యనిర్వహక ఇంజినీర్లు వంశీ, వెంకటేశ్వరరావు, మాధవరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పెదలబుడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం

### చంద్రబాబుది సమర్థవంతమైన పాలన పెదలబుడు సర్పంచ్ పి దాసు బాబు



అరకులోయ సెప్టెంబర్ 20 మనం న్యూస్:-కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం అరకులోయ మండలంలోని పెదలబుడు గ్రామంతోపాటు పలు గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ను నిర్వహించారు. కూటమి నేతలు, అధికారులు, ఇది మంచి ప్రభుత్వం పేరుతో ఉన్న స్టిక్కర్లను ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై అవగాహన కల్పిస్తూ ఆరు విజయాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెదలబుడు సర్పంచ్ దాసు బాబు మాట్లాడుతూ ప్రజలు జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన కాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనకు పట్టం కట్టారని పేర్కొన్నారు. వంద రోజుల్లోనే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేసిన ఘనత కూటమి ప్రభుత్వం అన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని, అన్ని రకాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100% నెరవేరుస్తారని చెప్పారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీలో 16, 437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పచ్చజెండా ఊపారు అని చెప్పారు. పింఛన్ సొమ్మును □1000 రూపాయలకు పెంచారని చెప్పారు. ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు అందుతున్నాయని చెప్పారు. అన్నదాతలకు రూ 1,674.47 కోట్లు, స్థానిక సంస్థలకు 1452 కోట్లు అందజేశారని,పేదల ఆకలి తీర్చేందుకు రూ 5 కే అన్న అన్న క్యాంటీన్లో భోజనం ఏర్పాటు చేసిందని, భూ హక్కు చట్టం రద్దు వారి ఆస్తులకు భద్రత కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు పంచాయతీ సెక్రెటరీ రాజ్ కుమార్, సచివాలయము సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం వందరోజుల పాలనతో సంతోషంలో ప్రజలు

### రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు



కశింకోట సెప్టెంబర్ 20 మనం న్యూస్:- మండలం లో అన్ని గ్రామాలతో పాటు సోమవరం ఏనుగుతుని చింతలపాలెం గ్రామాల్లో అందరి మంచి కోరుతూ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ ప్రజలతో ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంది కూటమి సర్కారు అని,దిగ్విజయంగా వంద రోజులు పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు అలాగే అనకాపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ,పార్లమెంట్ సభ్యులు సి యం రమేష్, అనకాపల్లి తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాలు మేరకు రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామల నాయకులు యువత మరియు సచివాలయం సిబ్బంది అందరు కలిసి ఇంటి ఇంటికి వెళ్లి ఈ వంద రోజులు చేసిన వంటి అభివృద్ధి పథకాలు కోసం ప్రతి ఒకరికి వివరించడం జరిగింది అని, ఈ వందరోజులలో పది రోజులు వరదతోనే సరిపోయింది అయితే ఆ పది రోజుల్లో "వరుదుడై" వచ్చి బాధితులను ఆదుకున్న చంద్రబాబు నాయుడు సమర్థత గురించి ప్రజలు వేయి నోళ్ళ పొగుడుతున్నారు అని అన్నారు. ఈ వంద రోజులు చంద్రబాబు పవన్ కళ్యాణ్ చేసిన పాలనకు వంక పెట్టలేం అని ప్రజలు అంటున్నారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కసింకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిన చిరంజీవి,మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల నూకు నాయుడు, వైస్ ప్రెసిడెంట్ బల్ల అప్పలకొండ,తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఆనల తాతీలు నాయుడు, గ్రామపంచాయతీ అధ్యక్షులు కోన రమణ,కోర్ కమిటీ సభ్యులు తెరపల్లి శ్రీనివాసరావు, జగత మాల్నాయుడు, తిర్రి నాగేష్ల,సింహాద్రి చిట్టిబాబు, జనసేన నాయకులు కోన సత్తిబాబు,పులిమంతుల గణేష్, మజ్జి బాలాజీ, ప్రసాదు ,ససివాలయం సిబ్బంది అనురాధ,భవాని,రూప, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

---



# బివీధి లైట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

### 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ పి.సంపత్ కుమార్ కు వినతి

మధురవాడ సెప్టెంబరు 21మనం న్యూస్ జీవీఎంసీ 5వ వార్డ్ పరిధిలో వీధిలైట్లు లేక, వెలగక ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని,నగర శివారు ప్రాంతాలు అయిన కొండవాలు ప్రాంతాలలో చాలా చోట్ల కరెంట్ స్తంబాలకు వీధి దీపాలు లేక ప్రజలు రాత్రి సమయాల్లో చాలా అవస్థలు పడుతున్నారుని,కొత్త విద్యుత్ స్తంభాలకు వార్డు మొత్తంగా దాదాపు 70వాట్స్ లైట్లు 80, 40వాట్స్ లైట్లు 30,20 వాట్స్ లైట్లు 200 అమర్చవలసి ఉందని వివరించారు.సంబంధిత అధికారులను ఆదేశించి త్వరితగతిన వీధి దీపాలు మంజూరు చేసి ప్రతీ స్తంభానికి వీధి దీపాలు అమర్చే విధంగా చర్యలు చేపట్టగలరని జీవీఎంసీ కమిషనర్ పి సంపత్ కుమార్ ను కార్పొరేటర్ మొల్లి హేమలత కోరారు.మరియు పి.పి-1,పి.పి-2,ఎన్.టి.ఆర్ హుద్ హుద్ కాలనీ, మారికవలస జే.ఎన్.ఎన్.యు. ఆర్.ఎమ్. కాలనీ,వై.ఎస్.ఆర్.కాలనీ, రాజీవ్ గృహకల్ప కానీలలోని ప్రధాన కూడళ్లలో ప్రజల రాకపోకలకు అనువుగా 5 రింగ్ పోల్ విద్యుత్ స్తంబాలు ఏర్పాటుకు సహకరించి 5వ వార్డు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

---

# గవరపాలెంలో దుర్గాదేవి శరన్నవరాత్రి పందిరాట మహోత్సవం

### నూతనఉత్సవ కమిటీ చైర్మన్‌గా ప్రముఖ వ్యాపారవేత్త భీమరశెట్టి వరాహ

అనకాపల్లి, సెప్టెంబర్ 20 (మనం ప్రతినిధి): అనకాపల్లి గవరపాలెంలో సతకం పట్టులో కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం దుర్గాదేవి శరన్నవరాత్రి సందర్భంగా ఆలయం వద్ద పందిరాట మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ రాట పూజలో పాల్గొన్న దంపతులు. పి వెంకట అప్పారావు, పొలిమేర శ్రీను, బుద్ధ సంతోష దంపతులు. ఈ ఏడాది దసరా ఉత్సవాలకు నూతన ఉత్సవ కమిటీని నియమించడం జరిగిందని, ఈ కమిటీ రెండు సంవత్సరాలు పాటు ఉంటుందని ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు తెలియజేశారు. బీశెట్టి అప్పారావు కళ్యాణ మండపంలో ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవం జరిగింది. నూతనఉత్సవ కమిటీ చైర్మన్ గా ప్రముఖ వ్యాపారవేత్త భీమరశెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ ధర్మకర్తలుగా 9 మందిని నియమించారు. విల్లూరి మాధవ, పిల్లా తారకేష్, పొలమరశెట్టి యుగంధర్,కర్రి కళ్యాణ్,కాండ్రేగుల వెంకట సాంబశివ, దాడి త్రినాథ్, బిశెట్టి ప్రసన్న, మళ్ళ రాజు, దాడి కిరణ్ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. దేవి శరన్నవరాత్రుల కరపత్రాన్ని, నాటికలు కరపత్రాలని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా దాడి జేయవీర్, కొణతాల మురళీకృష్ణ, కొణతాల సంతోష్ అప్పారావునాయుడు, కర్రి సన్యాసినాయుడు, శ్రీ గౌరీ పరమేశ్వరి కమిటీ శ్రీ గౌరీ పరమేశ్వరి ప్రజా టెంట్ హౌస్, శ్రీ మరిడిమాంబ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



---

# అన్నా క్యాంటీన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

భీమునిపట్నం, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : భీమిలిలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చాలనే ఉదాత్తాశయంతో మొదలుపెట్టిన అన్నా క్యాంటీన్లు విజయవంతంగా



నడిపించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నాణ్యతకు అధిక ప్రాధాన్యమిచ్చేలా ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్, కె.రామానాయుడు, గాడు అప్పలనాయుడు, చిన్ని కుమారి, గంటా నూకరాజు, గాడు వెంకటప్పడు, కొప్పల రమేష్, వెంకటేష్, నరేంద్ర, చెట్టిపల్లి గోపీ, నొడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, గరే గుర్నాథ్, అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, జోనల్ కమిషనర్ సింహాచలం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీని రద్దు చేయాలని ఎన్నికల కమిషన్ ను కోరతాం

### జగన్‌కు రాజకీయాల్లో కొనసాగే నైతిక అర్హత లేదు

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తికి రాజకీయాల్లో కొనసాగే నైతిక హక్కు లేదని, వైసీపీని రద్దు చేస్తే దేశానికి మంచిదని ఎలక్షన్ కమిషన్ ను కోరనున్నట్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆనందపురంలో శుక్రవారం జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి పవిత్ర ప్రసాదమైన లడ్డులో జంతువు కొవ్వు అవశేషాలున్నట్టు తేలడంతో హిందూ సమాజం నివ్వెర పోయిందన్నారు. విజయవాడ వరదలు మానవ సృష్టిగా అభివర్ణిస్తూ చంద్రబాబుపై తప్పుడు ప్రచారం చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఒంటెద్దు పోకడలు నచ్చక ఎంతో సన్నిహితంగా ఉన్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి లాంటి వారు కూడా వైసీపీని వీడుతున్నారని పేర్కొన్నారు. వైసీపీలో జగన్మోహన్ రెడ్డి ఏకాకిగా మిగిలిపోనున్నారని చెప్పారు. ప్రజా తీర్పును విశ్లేషించుకుని ముందుకు వెళ్లకపోతే వైసీపీ వచ్చే ఎన్నికల్లో సున్నా ఫలితాన్ని నమోదు చేయడం ఖాయమన్నారు. సాక్షి పత్రికకు రూ.650 కోట్లు దోచిపెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని జగన్ తీరుపై మండిపడ్డారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



భీమునిపట్నం, సెప్టెంబర్ 20, మనం న్యూస్: భీమిలి సముద్ర తీరం లో శుక్రవారం సాయంత్రం సుమారు 5 గంటల ప్రాంతంలో పురుషుని మృతదేహం కొట్టుకొని వచ్చింది. తీరంలోని మార్లిన్ క్లే హెూటల్ వెనుక ప్రాంతంలో చూసిన స్థానికులు పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆసుపత్రి కి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు వయస్సు సుమారు 40 సంవత్సరాలు ఉంటుందని, కుడి చేతిపై రాధ అనే పేరుతో పచ్చ బొట్టు ఉందని, మృతుని వివరాలు తెలిసిన వారు భీమిలి పోలీస్ స్టేషన్ లో తెలియపర్చాలని సిఐ బి. సుధాకర్ ఒక ప్రకటన లో తెలిపారు.

# జాబ్ మేళాలో 62 మంది ఎంపిక

భీమునిపట్నం, సెప్టెంబర్ 20, మనం న్యూస్: స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, భీమిలి ప్రభుత్వ పాలిటెక్నికల్ కాలేజ్ ఫర్ ఉమెన్ సంయుక్త అద్వర్యంలో



నిర్వహించిన ఉద్యోగ మేళాలో 62 మంది నిరుద్యోగ యువత ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. మురళీ కృష్ణ ఒక ప్రకటన లో తెలియచేసారు. ఈ మేళా కి 244 నిరుద్యోగ యువత హజరు కాగా, 62 మంది వివిధ కంపెనీలలో ఎంపిక కాగా వారికి ఆఫర్ లెటర్స్ అందచేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యభివృద్ధి సంస్థ ప్లేస్మెంట్ అధికారి రమేష్ నాయుడు, టాటా ట్రెంట్ లిమిటెడ్ నుంచి మణికంఠ, బి డేటా టెక్నాలజీస్ హిమజ, అపోలో నుంచి నాగ శంకర్, ఫ్లూయెంట్గ్రిడ్ రామకృష్ణ తదితర కంపెనీ ప్రతినిధులు, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ అన్నపూర్ణ, ఏపీ ఎస్ ఎస్ డి సి, సీడప్ సిబ్బంది పాల్గొన్నారు.

# గీతం దూర విద్య కోర్సులలో అడ్మిషన్లు

మధురవాడ సెప్టెంబరు21 మనం న్యూస్.... గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ (సిడిఓఈ) ఆధ్వర్యంలో దూర విద్యా విధానంలో ఎమ్.ఎ ఇంగ్లీష్ మరియు బిఎ, బికామ్ డిగ్రీ కోర్సులలో 2024 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు సిడిఓఈ డైరక్టర్ డాక్టర్ టి.శ్రీనివాస్ తెలిపారు. ఇంటి వద్ద నుంచి దూర విద్యా విధానంలో ఈ కోర్సులను అభ్యసించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడిరచారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో సూచనల మేరకు ప్రవేశ ధరఖాస్తు తేదీలను పొడిగించినట్లు ఆయన తెలిపారు. పూర్తి చేసిన ధరఖాస్తులను నవంబర్ 15వ తేదీలోగా అందజేయవలసి ఉంటుందన్నారు. పూర్తి సమాచారం దొండపర్తిలోని గీతం సిటీ సెంటర్ను సంప్రదించాల్సిందిగా సూచించారు. ఆన్లైన్ ధరఖాస్తుల కోసం cdl@gitam.edu వెబ్సైట్ను పరిశీలించాల్సిందిగా సూచించారు.

# జీవో 85ని నిరసిస్తూ అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి వద్ద ధర్నా

**జీవో 85 ని వ్యతిరేకిస్తూ ఆరోగ్య కేంద్రాల వైద్యులు నిరసన**

**రాష్ట్రవ్యాప్తంగా విధులను బహిష్కరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు**

**జీవో 85 ని రద్దు చేయాలి**

**ఏపీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అసోసియేషన్ డిమాండ్**




అనకాపల్లి, సెప్టెంబర్ 20 (మనం ప్రతినిధి): ఏపీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు అందరూ శుక్రవారం జీవో 85 ని నిరసిస్తూ అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ ఆసుపత్రి వద్ద ధర్నా చేపట్టారు. జీవో 85 ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా తమ విధులను బహిష్కరిస్తూ ధర్నా చౌక్ వద్ద అన్ని జిల్లాల డాక్టర్లు నిరసన తెలియజేయడ జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అసోసియేషన్ పిలుపు మేరకు 20 వ తారీకు న అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్స్ అందరూ జిల్లా వైద్యా ఆరోగ్య అధికారి (డిఎం హెచ్ఓ) లకు నిరసన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి జిల్లా వైద్యా ఆరోగ్య అధికారి (డిఎం హెచ్ఓ) ఎంవివికె బాలాజీ కి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రావు మాట్లాడుతూ జీవో 85 ని నిరశిస్తూ దానితో పాటు ట్రైబల్ ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న డాక్టర్లకు ట్రైబల్ అలవెన్స్ ఇవ్వాలని కోరారు. డాక్టర్ ప్రోగ్రాంకు హాజరవుతున్న డాక్టర్లు అందరకి ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం యొక్క అల్లెవెన్సెస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2020 లో జాయిన్ అయిన డాక్టర్లకు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. ఈ నిరసన కు ప్రభుత్వం స్పందిస్తూ ప్రభుత్వం చర్చలకు రెండు రోజులు వ్యవధి ఇవ్వాలని కోరగా దానికి అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్లందరూ కూడా మరలా సోమవారము లేదా మంగళవారము ప్రభుత్వం నిర్ణయించిన తేదీన చలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా చర్చల కోసం విజయవాడ వెళ్ళానున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రావు, సెక్రటరీ ఎస్తేరు రాణి తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా లో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు ప్రసాదం అంశంపై సమగ్ర విచారణ జరిపించాలి



ఇది గత ప్రభుత్వం తప్పిదమా? లేకా నేటి ప్రభుత్వం అసత్య ఆరోపణలా? నిగ్గు తేల్చాలి అనకాపల్లి, సెప్టెంబర్ 20 (మనం ప్రతినిధి): తిరుపతి లడ్డు ప్రసాదం అంశం పై జరుగుతున్న వివాద%శీ% ఇది గత ప్రభుత్వం తప్పిదమా ? లేకా నేటి ప్రభుత్వం అసత్య ఆరోపణలా ? సమగ్ర విచారణ జరిపిం నిగ్గు తేల్చాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక అనకాపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిన్ని యాదవ్ శుక్రవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదంలో జంతువులు కొవ్వుతో చేసిన నూనెను వాడారు అనే వచ్చే వార్తలు హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా ఉన్నాయని లడ్డు తయారీలో జంతు కొవ్వును వినియోగించడం వెంకటేశ్వర స్వామి భక్తులు ఊహించలేని విషయమని యాదవ్ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సమస్య గత ప్రభుత్వం తప్పిదమా లేకా నేటి ప్రభుత్వం అసత్య ఆరోపణల అనేది నిగ్గు తేల్చాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి వేగంగా దర్యాప్తు చేసి నిందితులను శిక్షించి హిందువుల మనోభావాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నామని యాదవ్ అన్నారు.

# ముంచంగిపుట్టు మండలంలో అప్రకటిత విద్యుత్ కోతలు

**ప్రజలు తీవ్ర ఇబ్బందులు**

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 20 (మనం న్యూస్: ముంచంగిపుట్టు మండలంలో అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ శాఖ సిబ్బంది శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సుమారు తొమ్మిది గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేశారు. దీంతో మండల కేంద్ర ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. సాధారణంగా విద్యుత్ సబ్‌స్టేషన్ లలో నిర్వహణ పనులు, విద్యుత్‌లైన్లపై ఉన్న చెట్లకొమ్మల తొలగింపు, ఇతర మరమ్మతుల పనుల సమయంలో సంబంధిత అధికారులు పత్రికా ప్రకటనలిచ్చి అధికారికంగా విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తారని, కానీ ఎటువంటి సమాచారం లేకుండా నిలుపుదల చేయడమేమిటని స్థానికులు మండి పడుతున్నారు. మరో వైపు వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, మీ-సేవ కేంద్రాలు, ఇంటర్నెట్, జెరాక్స్ సెంటర్లలో మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చిన ప్రజలు పడిగాపులు గాశారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో పనులు జరగక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు స్పందించి ప్రజలకు ముందస్తు సమాచారం అందించి అప్రకటిత విద్యుత్ కోతలను నివారించాలని, అలాగే వినియోగదారులు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ముంచింగిపుట్టు మండల ఉద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండ కరంట్ అప్రటిత పై మండలప్రజలు సిబ్బంది పై మండిపడు చున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖధికారులు, సిబ్బంది మండల ప్రజలకు సమాచారం ఇచ్చి కరంట్ నిలుపుదల చేయాలనీ కోరుచున్నారు.

# సత్యనారాయణపురము గ్రామప్రజలుపై దయ చూపండి

**జనసేన నాయకులు కోరుబిల్లి పరి**



కసింకోట సెప్టెంబర్ 20 మనం న్యూస్:–అనకాపల్లి సత్యనారాయణపురం బ్రిడ్జి దగ్గర నిత్యం ప్రజలు తిరిగే మార్గం, రెండు పంచాయతీలు ఉన్న ఏరియా ఎన్నోసార్లు ఘోర ప్రమాదలు జరిగాయి అని, వర్షం పడుతున్నప్పుడు కూడా జారిపోడిపోయి గోతులు పడి పోతున్నారు పిల్లలతో వెళ్తున్నప్పుడు అని ఆవేదన వ్యక్తం చేశారు, అంతేకాకుండా గర్భిణీలు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు అని,ఊరి ప్రజలు ఎన్నో ధర్నాలు ఎంతోమంది నాయకులు కు,అధికారులకి విన్నవించినా ఈ ఊరికి మోక్షం కలగలేదు అని ఆయన వాపోయారు. గత ప్రభుత్వంలో ఒక మంత్రి ఉండి మరియు ఎంపీ ఉండి కూడా పేపర్ ప్రకటనలు,సోషల్ మీడియా లో పబ్లిసిటీ మాటలు, శిలా పలకలు తప్ప ఊరికి ఏ న్యాయం జరగలేదని ఆయన అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లో ఐనా వాళ్ల కష్టాలకు మోక్షం కలుగుతుందని వేయికళ్లతో ఎదురు చూస్తున్నాను అని, దయ ఉంచి శాసన సభ్యులు కోణాతాల రామకృష్ణ,ఎంపీ సీఎం రమేష్, మాజీ మంత్రివర్యులు దాడి వీరభద్రరావు, మాజీ శాసన సభ్యులు పీలా గోవింద ఈ సమస్యపై దృష్టి సాధిస్తారని కోరుతున్నట్లు ఆయన తెలియజేశారు.

# క్రీడ పోటీలకు ఎంపిక కార్యక్రమం





గొలుగొండ సెప్టెంబర్ 20 మనం న్యూస్:–ఎస్ జి ఎఫ్ మండల స్థాయి అండర్ 14–17 (బాలురు /బాలికలు) పాఠశాలల క్రీడా ఎంపిక పోటీల కార్యక్రమం.గొలుగొండ మండలం ఏ ఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వి.నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గొలుగొండ మండల జెడ్.పి.టి.సి సుర్ల వెంకటగిరి బాబు, గ్రామ ప్రథమ పౌరురాలు లోచల సుజాత హాజరై రిబ్బన్ కట్ చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి చదువు మరియు మానసిక వికాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడం చాలా అవసరమని అలాగే సెల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని తెలియపరిచారు. తదనంతరం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించి వారి యోగ క్షేమాలు తెలుసుకొని పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారిని కోరేరు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి ఓ.సత్యనారాయణ,పాఠశాల చైర్మన్, లగుడు.రాజుల నాయుడు వ్యాయామ ఉపాధ్యాయులు టి.వి రమణ ఎంపీటీసీలు మామిడి కృష్ణ,రుత్తల రామకృష్ణ చింతల బుల్లి ప్రసాద్,సుర్ల అవినాష్ నాయుడు,పాఠశాల విద్యా కమిటీ సభ్యులు వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నా రు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలతో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్



అనకాపల్లి, సెప్టెంబర్ 20 మనం బ్యూరో: ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తియిన సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం అనకాపల్లి మండలంలో రేబాక గ్రామంలో గ్రామస్తులతో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మమేకమై, ప్రభుత్వ పాలన గురించి గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామస్తులకు అవగాహన కలిగించారు.ఇందులో భాగంగా ఒకటవ తేదీనే పింఛన్ల చెల్లింపు, అన్న క్యాంటీన్ ల ఏర్పాటు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, రైతుల ధాన్యం కొనుగోలు బకాయిల చెల్లింపు తదితర ప్రభుత్వ కార్యక్రమాలపై గ్రామస్తులతో చర్చించారు. ఈ సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" స్టిక్కర్లను గ్రామస్తులకు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డి ఓ మంజులవాణి, గ్రామస్తుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వంద రోజుల పాలనపై విస్తృత ప్రచారం

అనకాపల్లి, సెప్టెంబర్ 20 (మనం ప్రతినిధి): 81 వ వార్డులో పాత 19 వ వార్డులో అనకాపల్లి జిల్లా కార్యదర్శి మల్ల గణేష్ ఆధ్వర్యంలో మంచి ప్రభుత్వం 100 రోజులు పాలనపై ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని సంతోషిమాత కోవెల రోడ్డు దిబ్బ వీధిల లో నిర్వహిస్తూ మహిళలకు కరపత్రాన్ని అందించి వంద రోజుల్లో 100 కార్యక్రమాల్ని ప్రజలకు వివరిస్తూ అభిప్రాయ సేకరణ నిర్వహించమని గణేష్ తెలిపారు.ప్రతి నెల ఇంటి వద్దకే పెన్షన్ సకాలంలో అందుతుందా లేదా కానీ పెన్షన్ లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. సూపర్ సిక్స్ పథకాలు త్వరలో దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు అవుతుందని మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీలా రమణారావు మల్ల రామకృష్ణ, మల్ల మోహన్, మల్ల జగదీష్, బి ఎల్ వో రాము, నాయుడు, తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.





## రేబాక ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**పాల్గొన్న జిల్లా గ్రామ పంచాయతీ అధికారిణి శిరీష రాణి**

అనకాపల్లి, సెప్టెంబర్ 20 (మనం ప్రతినిధి) ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం భాగంగా మండలంలోని రేబాక గ్రామ పంచాయతీలో శుక్రవారం జిల్లా గ్రామ పంచాయతీ అధికారిణి శిరీష రాణి, ప్రతి ఇంటికి వెళ్లి 100 రోజుల్లో ప్రభుత్వం అందించిన పథకాలు వివరాలు ప్రభుత్వం చేసిన పనులు పైన ప్రతి ఇంటికి వెళ్లి అమలు చేస్తున్న పథకాలు మహిళలకు కరపత్రాన్ని అందించి వంద రోజుల్లో 100 కార్యక్రమాల్ని ప్రజలకు వివరిస్తూ ప్రతి నెల ఇంటి వద్దకే పెన్షన్ సకాలంలో అందుతుందా లేదా కానీ పెన్షన్ లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. సూపర్ సిక్స్ పథకాలు త్వరలో దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు అవుతుందని మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమం ఈఓపిఆర్డి ధర్మారావు, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు "పోలీస్ గ్రీవెన్స్ డే"

**జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక**



అనకాపల్లి సెప్టెంబర్ 20 మనం బ్యూరో:–జిల్లా పోలీసుశాఖలో వివిధ హెరీదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక తన కార్యాలయంలో "పోలీస్ గ్రీవెన్స్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ – పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీస్ గ్రీవెన్స్ డే" నిర్వహించుటలో భాగంగా సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు.వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించి, అర్హమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## నాలుగు లీటర్లు నాటు సారతో ఒక వ్యక్తి అరెస్ట్

గోలుగొండ సెప్టెంబర్ 20 మనం న్యూస్:–గొలుగొండ ఎస్సై రామారావు తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం ఉదయం 11.00 గంటల సమయంలో గొలుగొండ గ్రామ చివరన గొలుగొండ పోలీస్ వారికి రాబడిన సమాచారం ప్రకారం రైడ్ చేయగా 4 లీటర్లు నాటు సారా తో ఒక వ్యక్తి నీ పట్టుకొని కేసు నమోదు చేశారు.ఆ వ్యక్తి వివరాలు మట్టల చిలకారావు తండ్రి లేటు పోతురాజు 60 సంవత్సరాలు గొలుగొండ గ్రామం, అతనిని రిమాండ్ కు తరలించగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు అని తెలియజేశారు. అనంతరం ఎస్సై రామారావు మాట్లాడుతూ గ్రామాల్లో నాటు సారా అమ్మిన తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# స్వచ్ఛతహి సేవాస్ఫూర్తితో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




అనకాపల్లి, సెప్టెంబర్ 20 మనం బ్యూరో: స్వచ్ఛత హి సేవా స్ఫూర్తితో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. స్వచ్ఛత హి సేవ -2024 కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి మండలం రేబాక గ్రామంలో శుక్రవారం ఉదయం వివిధ విభాగాల ఆధ్వర్యంలో సమైక్యత అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ అవగాహన ర్యాలీలో డి ఎల్ డి ఓ మంజులవాణి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రెండు కిలోమీటర్లు తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రాజెక్టు అధికారికి వినతి

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 20(మనం న్యూస్): మండలంలో గల సుజనకోట పంచాయితీ కొత్త సుజనకోట గ్రామ జంక్షన్ నుండి కుమ్మరిపుట్టు మత్స్యగెడ్డ రేవు వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర తారు రోడ్డు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నేత సొలగం గాసిరం దొర డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో శుక్రవారం జరిగిన 'మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ కు ఆయన సమస్యలతో



కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. గత 40 ఏళ్లు మునుపు నిర్మించిన రహదారి కావడంతో రోడ్ అంతా పూర్తిగా మెటల్ రాళ్లు తేలి అస్తవ్యస్తం గా తయారయిందని, దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో అనేక మార్లు అధికారులకు విన్నవించిన స్పందన లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తారు రోడ్డు మంజూరు చేసి ప్రజల రాకపోకల కష్టాలు తీర్చాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు.

## మత్స్యగెడ్డలో ఫైబర్ బోట్లు అందించాలని వినతి

మండలంలోని సుజనకోట పంచాయితీ కుమ్మరిపుట్టు మత్స్యగెడ్డ లో ఫైబర్ బోట్లు లేక సుమారు 15 గ్రామాల గిరిజనులు గెడ్డ దాటేందుకు నాటు పడవలను ఆశ్రయిస్తూ ప్రమాదభరితంగా గెడ్డ దాటాల్సిన పరిస్థితి నెలకొందని, తక్షణమే పాడేరు ఐటీడీఏ పీవో జిల్లా కలెక్టర్ స్పందించి ఫైబర్ బోట్లు తాడు ఏర్పాటు చేయాలని ఐటీడీఏ పీవో అభిషేకు సిపిఎం పార్టీ సీనియర్ నేత ఎస్.గాసిరామ్ దొర విన్నవించారు. ఈ విషయంపై ఐటిడిఏ పిఓ స్పందిస్తూ కుమ్మరిపుట్టు మత్స్యగెడ్డలో బోట్లు, తాడు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు పిఓ అభిషేక్ ఆదేశాలు జారీ చేసినట్లు సిపిఎం నేత గాసిరం దొర స్థానిక విలేకరులకు తెలిపారు.

# పాడేరు నుండి కొరవంగి వరకు బస్ సర్వీస్ పునరుద్ధరణ కొరకు వినతి



పెదబయలు సెప్టెంబర్ 20మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం కోరంగి గ్రామంలో పాడేరు నుండి కోరంగి వరకు ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరించాలని కోరంగి గ్రామస్తులు ఆర్టీసీ డి ఎం కు ఉమామహేశ్వర రెడ్డి వినతి పత్రం సమర్పించారు, 1999 సంవత్సరం కుజ్జబంగి వయ బంగారు మెట్ట మీదుగా కోరవంగి వరకు ఆర్టీసీ బస్సు తిరిగేది, రహదారి బాగోలేని కారణంగా బస్ సర్వీసును రద్దు చేశారు, ప్రస్తుతం రహదారి మరమ్మత్తులు చేపట్టారు బస్ తిరగడానికి ఎటువంటి ఇబ్బందులు లేదని గ్రామస్తులు తెలిపారు, ఈ రహదారి, బస్ తిరిగితే గిన్నెల కోట జామిగూడ బూసిపుట్టు బాబు సాల, పొయ్యి పల్లి గ్రామపంచాయతీ ప్రజలకు ప్రయాణానికి అనుకూలంగా ఉంటుందని కు మద బస్సు కన్నా కోరంగి బస్సు ఎక్కువ లబ్ది చేకూరే అవకాశం ఉంటుందని గ్రామస్తులు తెలిపారు, కొరవంగి బస్సు లేక ప్రైవేట్ వాహనాల్ని ప్రజలు ఆశ్రయిస్తున్నారని, అధిక చార్జీలు వసూలు చేసి వాహనదారులు సొమ్ము చేసుకుంటున్నారని, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, ఆర్టీసీ డిఎం ఉమామహేశ్వర రెడ్డి సానుకూలంగా స్పందించి కోరంగి వరకు ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ బోండ వరహాలమ్మ, మాజీ ఎంపీటీసీ మాధవరావు, మాజీ సర్పంచ్ సోమన్న, మాజీ ఎంపీపీ కొండయ్య, పి సింహాద్రి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గౌతు వీధి అన్న సమారాధనలో పాల్గొన్న దాడి రత్నాకర్



కసింకోట సెప్టెంబర్ 20 మనం న్యూస్:- గౌతు వీధిలో శ్రీ వినాయక నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటుచేసిన శ్రీ సిద్ధి వినాయక స్వామి వారిని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు దాడి రత్నాకర్ కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు

# హామీలన్నీ అమలు చేసాం

## మండలంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

రాజ వోమ్మంగి, సెప్టెంబర్ 20 మనం న్యూస్: మండలంలోని జడ్డంగి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం అధికారులు నిర్వహించారు. మండల స్పెషల్ అధికారి జాన్ రాజు, ఎం ఈ ఓ కే వి వి సత్యనారాయణ దొర ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో చేపట్టిన పనులను, ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అలానే కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డిఎస్సీ లో 16, 437 ఉపాధ్యాయ పోస్టులు బర్తిచేపట్టడం, పింఛన్ ఒకేసారి 1000 పెంచి 4000 లబ్ధిదారుడికి ఒకటో తారీఖున ఉదయాన్నే అందజేయడం,ప్రతి నెల ఒకటో తారీకున ఉద్యోగు కి జీతాలు అందజేయడం, 5 తోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లు పున ప్రారంభం, ల్యాండ్ టైటింగ్ యాక్ట్ రద్దుపరిచి ప్రజల ఆస్తి కి భద్రత కల్పించడం, ఇటీవల వరదలతో విజయవాడ అతలా కుతల మవడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 రోజుల పాటు బస్సులోనే ఉండి నిద్ర హారాలు మర్చి ప్రజలకు అండగా నిలవడం చారిత్రక ఘట్టం. ఇలా 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు అధికారులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పావని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జి తేజశ్రీ, మహిళా పోలీస్ నాగమణి తదితర సచివాలయ సిబ్బంది ఉన్నారు.



# మారుమూల గ్రామం మారుమొగింది

## వంద రోజులు పరిపాలన సంక్షేమ కార్యక్రమం


పెదబయలు సెప్టెంబర్ 20మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం గోమంగి పంచాయతీ గుల్లేలు గ్రామంలో సూపర్ ఎంపిటిసి భాస్కరరావు ఆధ్వర్యంలో ఏన్ డి ఏ కూటమి అధికారం లో వచ్చిన 100 రోజులో పరిపాలన అనేక సంక్షేమ కార్యక్రమంలో చేపట్టిన భాగంగా నార చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రికి ప్రజలందరు కృతజ్ఞతలు తెలుపుతున్నారనిఈ మేరకు గడప గడప కు ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం భాగంగా గుల్లెలులో , గోమాంగి పంచాయతీ చెందిన ప్రజాప్రతినిధులు లతో గ్రామ గ్రామాన వాడవాడనా సంక్షేమ పథకాలపై విపులంగా ప్రజల వద్దకు తీసుకుని వెళ్లారు ఇంకా మునుముందుకు సంక్షేమలు కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి కి పూర్తిస్థాయి సహకరించాలని ఆయన తెలిపారు , ఈ కార్యక్రమంలో గుల్లేలుపంచాయతీ బూత్ ఇన్చార్జి, వంచరంగి రమణమూర్తి , గుల్లెలు రాంబాబు ,గుల్లేలు పంచాయతీ మాజీ వైస్ సర్పంచ్ గంగన్న , గోమాంగి ఇన్చార్జి కుంబిడి కనకరాజు, గంపరాయి ధనుంజయ్, సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# దేవీపట్నం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కే షరీఫ్



దేవీపట్నం సెప్టెంబర్ 20 (మనం న్యూస్): దేవపట్నం నూతన ఎస్సైగా కే షరీఫ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేసిన ఎస్ఐ కెవి నాగార్జున బదిలీ చేసి ఆ స్థానంలో కాకినాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కే షరీఫ్ ను నియమించారు. నూతన ఎస్సై షరీఫ్ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా సహించేది లేదని ప్రజలు ఎటువంటి కష్టాలు వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి తమ బాధలను చెప్పుకోవచ్చు అని ఆయన తెలియజేశారు.

# అనకాపల్లి పట్టణ బాలకృష్ణ, ఎన్టీఆర్ ఫ్యాన్స్ నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమం



అనకాపల్లి, సెప్టెంబర్ 20 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణ బాలకృష్ణ, ఎన్టీఆర్ ఫ్యాన్స్ నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాడి రత్నాకర్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు రాజకీయాల్లోకి వచ్చి నాన్నగారు, దాడి వీరభద్ర రావు, ఎమ్మెల్యే అయినప్పటి నుండి నందమూరి కుటుంబంతో తమకు ఎంతో మంచి అనుబంధము ఉందని అన్నారు. నందమూరి బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ తో నేటికీ మంచి సత్సంబంధాలు ఉన్నాయన్నారు. ప్రతీ నందమూరి అభిమాని ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు చేస్తూ మన అభిమాన తారలకు పేరు తెచ్చే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా పొలిమేర నాయుడు, నూతన కార్యవర్గ ప్రెసిడెంట్ మళ్ళ సంతోష్, వైస్ ప్రెసిడెంట్ కాండ్రేగుల సతీష్,సెక్రెటరీ విల్లూరి అప్పలనాయుడు, జాయింట్ సెక్రెటరీ మురళి రమణ బాబు, ట్రెజరర్ దూలం రాంప్రసాద్, జాయింట్ క్యాషియర్ మహేష్ మరియు అనకాపల్లి బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వందరోజుల పాలనపై విస్తృత ప్రచారం

అనకాపల్లి, సెప్టెంబర్ 20 (మనం ప్రతినిధి): 81 వ వార్డులో పాత 19 వ వార్డులో అనకాపల్లి జిల్లా కార్యదర్శి మల్ల గణేష్ ఆధ్వర్యంలో మంచి ప్రభుత్వం 100 రోజులు పాలనపై ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని సంతోషిమాత కోవెల రోడ్డు దిబ్బ వీధిల లో నిర్వహిస్తూ మహిళలకు కరపత్రాన్ని అందించి వంద రోజుల్లో 100 కార్యక్రమాల్ని ప్రజలకు వివరిస్తూ అభిప్రాయ సేకరణ నిర్వహించమని గణేష్ తెలిపారు. ప్రతి నెల ఇంటి వద్దకే పెన్షన్ సకాలంలో అందుతుందా లేదా కానీ పెన్షన్ లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. సూపర్ సిక్స్ పథకాలు త్వరలో దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు అవుతుందని మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీలా రమణారావు మల్ల రామకృష్ణ మల్ల మోహన్ మల్ల జగదీష్ బి ఎల్ వో రాము నాయుడు, తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 100 రోజులు మంచి పాలనపై ప్రత్యేక కార్యక్రమం



గొలుగొండ సెప్టెంబర్ 20,మనం న్యూస్:- గొలుగొండ మండలం పరిధి లో పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం 100 రోజులు పాలనపై మంచి పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధికారం చేపట్టిన 100 రోజుల్లో నే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని, పింఛన్లను పెంచి అవ్వ తాతలకు అండగా నిలిచామన్నారు,ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దుచేసి రైతులకు అండగా నిలిచామన్నారు, పేదవారికి పట్టెడన్నం పెట్టాలనే అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డేవిడ్ రాజు,జోగంపేట మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, పాత మల్లంపేట లో సర్పంచ్ అరుణ,నాగపురం, గుండు పాల, మల్లంపేట,చోద్యం పలు గ్రామాల పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్



విశాఖపట్నం సెప్టెంబరు 21 మనం న్యూస్....గణనాథుడు భక్తులందరినీ ఎటువంటి విఘ్నములు కలగకుండా చూడాలని వేడుకున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రువారం నగర మేయర్ చినగదిలి నేతాజీ నగర్ వద్ద లలితా పరమేశ్వరి ఆలయం ప్రాగణంలో మహావీర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై అన్న ప్రసాదం భక్తులకు అందించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నేతాజీ నగర్ మహావీర యూత్ సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం జరగడం ఎంతో సంతోషమని తెలిపారు. అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరకు ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే ఘనములకు అధిపతి అయిన గణనాథుడు ప్రతి భక్తుడిని ఎటువంటి విఘ్నములు లేకుండా సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని అలాగే విశాఖ నగర అభివృద్ధి చెందే విధంగా ప్రతి పనిలో ఉండి నగరం అభివృద్ధి చెందేలా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో మహావీర యూత్ కమిటీ సభ్యులు రాము సాయి కొండల గణేష్, పోతిన భరత్, నల్ల వంశీ,గుజ్జరి మురళి, ఛానల్ వెంకట అప్పారావు, జి శ్రీను వాస్, రాయిని వెంకట అప్పారావు ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఓ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా ర్యాలీ

బుచ్చయ్యపేట సెప్టెంబర్ 20 మనం న్యూస్:- మండలంలోని వడ్డాది గ్రామంలో 3 వ రోజు పంచాయతీ ఈవో లోవరాజు ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా ర్యాలీ కస్తూరిబాయ్ స్కూలు విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. ఈవో లోవ రాజు మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాల్లో పరిశుభ్రతం గా ఉంచుకోవాలని కోరారు, నేను పరిశుభ్రంగా ఉంటాను నా చుట్టుపక్కల వాళ్ళు కూడా పరిశుభ్రతంగా ఉంచుతాను అనే నినాదాలు చేశారు, రోడ్ల పై చెత్త ఎవరు వేయకూడదన్నారు, ఆ చెత్తతో ఏరువులు వేస్తే పంటలు మంచిగా పండుతాయి అన్నారు, దేశ సేవ ప్రధానమంత్రి మోడీ అభిప్రాయాన్ని ఆశయాన్ని నిలబెడదామన్నారు. మన ఆరోగ్యం గా ఉంటే మన దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సిబ్బంది, కస్తూర్బా ప్రత్యేక అధికారి కోసూరి అన్నపూర్ణ, వైద్య సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.




## మండలంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం



దేవరాపల్లి సెప్టెంబర్ 20 మనం న్యూస్ : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తూ ముందుకు వెళుతున్నట్లు కూటమి నాయకులు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు అన్నారు. దేవరాపల్లి పంచాయతీ నందు శుక్రవారం కూటమి ప్రభుత్వం 100 రోజులు చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరించే ఇంటింటికి స్టిక్కర్లు అందించారు. అలాగే తారువ గ్రామంలో కూటమి నాయకులు అల్లు శ్రీనివాసరావు, రెడ్డి అశోక్ కుమార్, సిహెచ్ వెంకట్రావు, ఆర్ సత్తిబాబు మరియు సచివాలయ సిబ్బంది కలిసి 'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్లు ఇంటింటికి అందించారు.